# ఉద్యోగం దొరికింది

అప్పటికే ఆ మెట్రిక్యులేషన్ ఫీజు క్రింద అరఎకరం మాగాని హారించుకుపోయింది కర్పూరంలా. ఎలాగోలాగు ఆ సర్టిఫికేట్ హస్తగతం చేసుకున్న తరవాత భారతదేశంలో ఉన్న కాలేజీల్లో ఖాళీలు లేక తిన్నగా ట్రెయినింగ్ చదివి పేరు ప్రక్కన వేసుకోటానికి వీలులేని ఒక అర్హతను చేజిక్కించుకున్నాను.

నా విద్యా సంగ్రామంలో ఎన్నో సంవత్సరాలు కష్టపడి జయించుకున్న ఈ నా సరిఫికేట్లను ఇన్నాళ్ళబట్టీ ఉద్యోగం రాలేదేమని నేను విసుక్కున్నప్పుడల్లా నాకే తోచేది వెంటనే, దేశంయింకా కొంత దిగజారి పోవాలిగావల్ను అని.

తమదని ఒక దమ్మిడీ కూడా లేని నిలయవిద్వాంసులైన కొంతమంది మిత్రులు, నా కెక్కడ ఉద్యోగమొస్తుందో, నే నేఊరు వెళ్ళిపోతానోనని నిరాశాపూరిత హృదయాలతో దిగులుపడేవారు.

ఒక రోజున, అంతకు ముందు మూడేళ్ళబట్టీ నేచేసిన ప్రయత్నం తాలూకు ఫలమొకటి మాయింటి కొచ్చింది.

'ఇంకేముంది, రానేవచ్చింది, ఏంచేస్తాం నేననుకున్నా నా యింతపని జరుగుతుందని,' అని ననుకోలేదు గాని, వచ్చిన ఉత్తరం చించి చదివేను. మాయింటి వరండాలో పెద్దగా చదివేను. వెంటనే చిన్నగా చదవవలసి వచ్చింది. మొత్తంమీద చదివేశాను.

ఆది విని మా మిత్రులంతా తలవంచుకున్నారు వేళ్ళు నొక్కుకుంటూ. సరే!

**ఓగిరాల కృష్ణ**

మేము వస్తామని వీధిగుమ్మంవైపు దారి తీశారు. మావాళ్ళకీ ఘటం అర్థం కాలేదు. మరి నాకూపూర్తిగాఅర్థం కాలేదు. ఏమిట్రా సంగతి,అని మూడు గొంతుకలొక్కుమ్మడిగా మ్రోగాయి. దాంతో నా నాలిక కొంతసేపు పనిచెయ్యటం మానేసింది. "ఏమిటేమిటి?' ఆ డిక్షనరీ యిలా పట్టుకురండి తేల్చేస్తాను," అన్నాను. నీవేతప్ప యితఃపరం బెరుగ ననుకుంటూ మనస్సులో.

మావాళ్ళు నేనేం చెబుతానో అని నా వంక చూస్తూ నిలబడ్డారు మెడనరం పట్టేదాకా.

రైతో! అనే గావుకేకతో ఆ వచ్చిన కాగితంలోని పరిభాష లేటతెల్లమైన తెలుగులో వివరించాను. "నాకు ఉద్యోగం వచ్చినది. పిరాపురంలో ఉన్న స్కూలులో మేష్టరీపని చేయవలసినదిగా ఆర్డరు వేసినారు. రేపు ఉదయము పది గంటలకే తప్పక చేరి తీరవలయునని గట్టిగా బ్రతిమలాడుచున్నారు."ఇది నా అనువాదం.


ఈ మాటలు వినేసరికి మావాళ్ళకి, ఇంతింతై అంతంతై, ఆ వచ్చిన సంతోషము మరెంతెంతో అయింది.

"అయ్యో పీడ మొఖం యీడ్చ, యిప్పటికే రెండురోజులాలస్యం చేశాడే ఈ పోష్టువాడు" అని నేమొత్తుకున్నాను. ఇంక ఎక్కువ టైంలేదు. రేపటికల్లా చేరాలి.

'వెళ్ళిరారా నాయనా' అన్నది మా బామ్మ. నా ముఖంలో ఉద్యోగకళ ఉన్న సంగతి మా నాన్నకు అప్పటిదాకా కనపడలేదు.

'దేశంగానిదేశం వేశారేరా, నాయనా,' అని మా అమ్మ యిదౌతుంటే, మా నాన్న చెప్పేశారు, ఆ, ఉద్యోగం పురుషలక్షణం, ఎక్కడికైనా వెళ్ళి చేయవలసిందేనని.

మరుక్షణంనుంచి ప్రయాణ సంసిద్ధుడనయ్యాను. అన్నిగదుల్లో ఉన్న అన్ని పటాలకి దుమ్ము దులిపి దణ్ణంపెట్టి రకొమని



శ్రీకాళహస్తీశ్వరాలయ గోపురంపై వున్న సముద్రమథన శిల్పఖండం

జట్కాలో ఎక్కాను. వెంటనే ఒకపది నిముషాలు వరుసగా ఆ జట్కా గుఱ్ఱం చేసిన సకిలింపు నాకు అన్ని అపశ్వనులకు అండగా నిలిచింది.

ఇక చూసుకోండి ఆ గుఱ్ఱం పరుగెతింది! ఆహా! శరవేగ వాయువేగాలతో తేలిపోతోంది. నాకో పాట పాడాలనిపించింది. కాని, బండివాడు మూర్ఛపోయి గుఱ్ఱం బెదిరితే తరువాత చాలా అవస్థ పడాల్సి వస్తుందని మానేశాను.

ఏ చిన్ననాటి వైరమో గాని, ఆబండి చక్రాలు రెండూ, ఒకదానికొకటి సరిగా సహకరించడం లేదు. దాదాపు ఒక అడుగు వెనుకపడ్డా రెండో చక్రం కూడా తప్పదురా తద్దినం అని స్టేషనువైపే పరుగెతింది.

మాయింటి మలుపు తిరిగేదాకా ఏం కూర్చున్నానో సరిగా కూర్చున్నచోట అంతే! ఇకమళ్ళా స్థిమితం లేదు శరీరానికి. కొద్ది మార్పుతో తలకుబసులు, కాళ్ళే కొట్టుకున్నాయి టాపుకి. ఆ గుఱ్ఱం దౌడుకి ఆ కాస్తవేలా సుళ్ళు తిరగడంతో నాకు భూమి గుండ్రంగానే ఉన్నట్లు అనిపించింది.


స్టేషన్ రాగానే పెద్ద యాక్సిడెంటునుండి బయటపడ్డ వాడిలా బండిలోనుండి బయటకు దూకి, బండివాడికి ఫైన్ వేసే హోదా లేక, బాడుగ యిచ్చి పంపించాను.

టిక్కెట్టు కొనేసి ఆచిన్న స్టేషన్నుంచి విజయవాడ దాకా అరగంటలో అవలీలగా ప్రయాణం చేశాను. అప్పుడప్పుడు నేను మాట్నీలకోసం వెళ్ళే రూట్ అది.

అది విజయవాడ స్టేషను. రాత్రి తొమ్మిది గంటలవేళ అయింది. మోడరన్ కేఫ్‌లో భోంచేసి ఎడమచేతిలో పెట్టె పట్టుకుని కుడి చేతికి సంచీ తగిలించి సెకండు క్లాసు వెయిటింగ్ రూముకి మోసుకుపోయి, అక్కడో పెద్ద బల్లమీద పడేశాను. కొద్దిసేపయినా కాలక్షేపమవుతుంది గదా అనే ఉద్దేశంతో బయటికి వచ్చి ఒకకిల్లీ వేసుకుని, తిరిగి వెయిటింగ్ రూముకి అడుగువేశాను. నాపెట్టె, సంచి బల్లమీద లేవు. గుండె పగిలినంతపని అవలేదుగాని, ఆశ్చర్యం వేసింది. వెంటనే అణిగిపోయింది. నాసామాన్లు ఆ వెయిటింగ్ రూములో ఉన్న ఒకసిమెంటు గట్టుమీద పెట్టి ఉన్నాయి. అదిచూసి నేనుచేసిన మోటుపనికి నాకే చిన్నతనం వేసింది. వాటి భద్రత విషయంలో నాకేం భయం లేకపోయినా, అయినా ఎందుకైనా మంచిదని, పెట్టెతాళం గట్టిగా అయిదారుసార్లు లాగి చూశాను. నాఖర్మం కాలి అది ఊడనే ఊడింది. వెంటనే "అయ్యో భగవంతుడా నన్నింకా పరీక్షిస్తున్నావా? నేనెప్పుడో ప్యాసయ్యానయ్యా, ఇప్పుడు ఎలా? ఈ స్టేషనులో తాళాలు దొరకవే!" అని స్వగతం చెప్పుకున్నాను ప్రక్కవాళ్ళకి వినబడకుండా.

సరే, యిక చేసేదిలేక ఆ పెట్టెలో అట్టడుగున ఉన్న మనీపర్సు బయటికిలాగి గబుక్కున జేబులో వేసుకున్నాను. అంతదాకా కళకళ్లాడుతున్న పెట్టె 'నాప్రాణం తీసేశావా' అన్నట్లు నావంక చూసింది.

ఆగదిలోఉన్న ఫాను అక్కడఉన్న వేడి గాలిని తలాకాస్త పంచిపెడుతోంది. అంతా నిశ్శబ్దంగా ఉన్నది. నలుగురైదుగురు పెద్ద మనుష్యులు పేపరు చదువుకుంటున్నారు. ఆ వాతావరణం నాకేమీనచ్చక చల్లగాలి కోసం బయటికి వచ్చాను.



గుంటూరుజిల్లా, నరసరావుపేట తాలూకా కోటప్పకొండవద్ద ఏటేటా మహాశివరాత్రికి జరిగే ప్రభల సంబరం.

స్టేషనంతా చాలాసందడిగా ఉన్నది. ఈ చివరనుండి ఆచివరిదాకా మిల్కుబార్లు తెల్లగా స్వచ్ఛమైన కాంతి నిస్తున్నాయి. టిక్కెట్టు కలెక్టర్లు అసలైన డ్యూటీలో ఉన్నారేమో తెలియదు గాని, అటునుంచి యిటు, యిటునుంచి అటూ తిరుగుతున్నారు. తీగకి కాయబరువా? అనే లెఖ్ఖలో పోస్టు బంట్రోతులు, పెద్దపెద్ద సంచులు మోసుకొస్తున్నారు. జనమంతా గుంపులు గుంపులుగా కూర్చొని ఉన్నారు. కొంతమంది మహాఉత్సాహంతో ప్రయా

# ☆ ఉద్యోగం దొరికింది ☆

కాలకబుర్లు గావల్సి చెప్పేసుకుంటున్నారు. రైల్లో బాగా నిద్రపట్టడానికి కాబోలు కొంతమంది ముందే చికిత్స తీసుకుంటున్నారు మాలిస్ లాంటిది.

ఎటు చూచినా గోలగా ఉంది. అమ్మేవస్తువుల పేరేమిటో సరిగా అర్థంగాకుండా అరుస్తున్నారు కొందరు. ఒకడు మరీ చేతిలో తట్టాబుట్టా లేకుండానే ఏదో అరుచుకుంటూ పోతున్నాడు. వాడు నా ప్రక్కనుంచి రాసుకుపోతున్నప్పుడు వాడి జేబులోని పరికరాలను మా యింట్లోని, గులివి తెడతో పోల్చుకోవటంతో అర్థమైంది వాడివ్యవహారం నాకు. విశాఖపట్నంవైపు వెళ్ళే జనతాకి టైమింకా ఓ అరగంట ఉన్నది.

అలాగే ప్లాట్ ఫారంమీద నడుస్తూవుని తిన్నగా స్టేషనుమాస్టరు ఆఫీసుదగ్గరికి వెళ్ళాను. అక్కడ ఉన్న ఒక బ్లాక్ బోర్డుమీద జనతా అరగంట లేటు అని వ్రాసి ఉంది. అదిచూడగానే నాబరువు ఒకపౌను తగ్గినట్లనిపించింది. ఎవరీవెధవపని చేసిందని నే చూస్తుండగానే లోపలినుంచి ఒక తెల్ల కోటువాలా వచ్చి బహు తేలిగ్గా అరని ఒకటి చేశాడు. ఎవడీనిర్దయుడు అని లోపల అనుకుని, వెంటనే తెలుసుకున్నాను, ఈమార్పు చేసినది అనధికారవరాలు కావని.

ఇంకా గంటటైముంది గదా, ఒక చిన్న కునుకుతీద్దామా అనుకున్నాను. కాని వెంటనే 'ఛీ! ఏమిటెంత అమంగళమైన ఆలోచన' అనిపించింది. జనతా నా మీదనుంచి పోయినా నాకు మెలుకువరాదని నాకు పూర్తిగా తెలుసు.

ఇలా ప్లాట్ ఫారంమీద ఎంతకాలం తిరుగుతాం గనుక అని తిరిగి విడిదికి వెళ్ళిపోయాను.

మహాశ్చర్యం! మహోపకారం! అక్కడ ఒక యిద్దరు పిఠాపురం స్కూలుసంగతే మాట్లాడుకుంటున్నారు. భేష్! అని వాళ్ళ ప్రక్కనే ఉన్న కుర్చీపైన కూలబడ్డాను తోడుదొరికిందంటూ.

వాళ్ళ సంభాషణ చూస్తే ఆ యిద్దరిలో ఒకరు ఇప్పుడు నేను వెళ్ళబోయే రైల్లో పిఠాపురమే వెళ్ళబోతున్నారు. చూడబోతే స్కూల్లో ఏదో ఉద్యోగం కోసమే వెళుతున్నట్లుగా తోచింది.

ఉన్నట్టుండి ఆ యిద్దరు గబుక్కున లేచి వెళుతున్నారు. అయ్యో! అదేమిటి నన్ను పిలవకుండా వెళుతున్నారు అని అనిపించింది. అవ్వే! నన్నెందుకు పిలుస్తారు అని సమాధానం తట్టింది. నేను సంసారం చేత పట్టుకుని వారివెంట బడ్డాను. వారు తిన్నగా జనతా రైల్లో ఆఖరి పెట్టెలో ఎక్కి కూర్చున్నారు. నా పెట్టెగూడా అదే అన్నట్లు నేనూ ఆ పెట్టెలోకే ఎక్కాను.

మా వారఫలాలు, యోగం బాగున్నాయేమో మరి, పెట్టెలోమాత్రం మాకు ఊపిరాడకుండా చేసేటంత జనం ఎక్కలేదు. కాని ప్రయాణం చేస్తున్నవారంతా మూతి బిగించుకు కూర్చోలేదు గనక చుట్టూ చాలా సందడిగానే ఉన్నది. నేను బెడింగుతీసి పైన పరిచాను. తిరిగి పెట్టెలో చూస్తే ఆ యిద్దరు లేరు. ఇదేమిటిలా అయిందని కంపార్టుమెంటు గేటుదగ్గిరకువెళ్లి మధ్య నుంచుని అటూ యిటూ చూశాను. ఆ యిద్దరు వచ్చినదారినే తిరిగిపోతున్నారు. ఇదేమా అని అనుకుంటూండగా ఆ యిద్దరూ శత్రువుల్లా విడిపోయి, ఒకాయన మాత్రం తిరిగివచ్చి నా పెట్టెలోనే కూర్చున్నాడు.

రైలు కదిలింది. చూస్తుండగానే విజయవాడ సేషను దాటి వెళ్లిపోయింది రైలు. ఊళ్లోని లైట్లుకూడా కనబడటం మానేశాయి. ఇక నేనుకూడా లోపలి కెళ్ళిపోయినాను. పైవైపునే నాలాగే బెడ్ పరుచుకున్న అతను, పైకెక్కి పడుకున్నాడు. దూర ప్రయాణాలు చేసేవాళ్లు కూర్చోటం ఏం బావుంటుందని నేనుగూడా పైన పడుకున్నాను.

నా సహవాసి ఏదో నిరాశగా ఆలోచిస్తున్నాడు. నాకప్పుడే నిద్రలాంటిది వళ్లంతా వ్యాపించేలా గుంది. మా యిద్దరికీ మధ్య పైన ఒక్కటే ఒక ఫాను తిరుగుతోంది. దానిగాలి పైసా ఎత్తుకూడా నాపై ప్రసరించటంలేదు. ఇలా కాదనుకుని, ఆ ఫాను నా వైపు త్రిప్పుకోటంతో వచ్చే గాలంతా నా మీద పడటం, నేనొక చిన్న కునుకుతీయటం జరిగింది. ఒక అరనిముషంలో మా యింటిదాకా వెళ్ళిపోయి, తక్షణమే, తటాలున జనతా పెట్టెపైన వ్రాలేను. పరిస్థితి ఏదో మార్పుగా తోచింది నాకు. మాద్దునుగదా ఆ ఫాను, అతగాడు పూర్తిగా తనవైపు త్రిప్పుకుని, ఆ మలయమారుతపు టలలలో ఉయ్యాలలూగుతూ నిద్ర పోతున్నాడు. వెంటనే నా జేబులోఉన్న టిక్కెట్టు

ఒక డాక్టరుగారు తన పాత పేషంటును ఒకచోట కలుసుకున్నారు.


డాక్టరు: ఇప్పుడు మీ వళ్లు స్తిమితపడ్డట్లున్నదే. మీకు మార్పు అవసరం అని చెప్పానా, చూడండి నా సలహా ఎటువంటిదో?

రోగి: ఔనండీ.

డాక్టరు: అయితే మార్పు కోసం ఎక్కడికి వెళ్ళారు?

రోగి: మరో డాక్టరు దగ్గరికి.

కుమారి కాజ వెంకటకమల,
విజయవాడ.

ఒకసారి ఘట్టిగా చూసుకొని, కన్‌సెషన్ లాంటిదికూడా నాకేమీ లేదని తేల్చుకుని, ఆ ఫానును పూర్తిగా నా వేపుకు తిప్పుకుని, నిద్రపోకుండా, జాగ్రదవస్థలోనే గాలిని అనుభవిస్తున్నాను నేను నిద్రపోవటల్లేదని కనుక్కోలేక ఆ వెఱ్ఱివాడు, నే నొక కన్నుతో చూస్తుండగానే ఫాను తన వేపుకు లాక్కున్నాడు హక్కంతా తనదే అన్నట్టు.

ఈ తరహా చూచిన నాకు గంపెడు అనుమానం కలిగింది యితడెవరా? అని. సరే ఎవరో తేల్చుకోవటం మంచిది గదా అని, తిరిగి ఆ ఫాను పొజిషన్ తప్పించాను. అంతే! తరువాత ఏంచేశానో నాకే తెలియదు. నాకు కొన్ని యుగాలు గడిచినటుగా తోచింది. కొంతసే పయినతరువాత నన్నెవరో కొడుతున్నట్లుగా అనిపించింది. ఆహా! ఎవరో చిచ్చి కొడుతున్నారల్లే ఉంది, కొట్టనియ్యమనుకుని, తిరిగిమాస్తే దబ్బలకుగుతారేమోనన్న అనుమానంతో ఊరుకున్నాను.

"ఏమండీ మిమ్మల్నేనండీ" అన్న మాటలు వినిపించేసరికి, ఎదురుగా ఉన్నతడు ఫాను విషయం తగాదాకొచ్చాడనుకుని యువతలికి తిరిగేను. తక్షణమే పరిస్థితి అర్థంచేసుకుని ఆ నిద్రలేపిన టికెట్ కలెక్టరుకి నా టికెట్ చూపించాను, నా విరోధికూడా చూడాలనే ఉద్దేశంతో.

నాకు వళ్ళుమండింది ఆ ఫానుమళ్లా అలా తిరిగి ఉండటం చూసి. వెంటనే అడిగేశాను అతన్ని 'మీ దేవూరండీ' అని. అతను ముక్తసరిగా 'మీ ఊరే' అన్నాడు.

'మీ పేరు' అన్నాను.

'వెంకటేశ్వర్లు' అని చెప్పాడు.

'మీకు ఫాను అటూ యిటూ తిప్పటమేనా పని' అని నోటిదాకా వచ్చి, 'మీ రేం చేస్తున్నార'ని మాత్రమే అడిగేను.

పిఠాపురం స్కూల్లో ఉద్యోగానికి వెళుతున్నానన్నాడు.

'దేనిగానండీ' అని ఆదుర్దాగా అడిగేను.

'రిజర్వుడు'గా వెళుతున్నానన్నాడు.

'రిజర్వుడా!' అందుకే ఫాను అలా లాక్కున్నాడనుకున్నాను.

రిజర్వుడు అంటే ఏదో పెద్ద ఉద్యోగం, అదేదో హెడ్మాష్టరులాంటిదనుకున్నాను, సినిమాహాల్లో రిజర్వుడు జ్ఞాపకానికొచ్చి. ఈ పెద్దమనిషితో యిప్పటినుంచే పరిచయం చేసికోవటం ఎందుకైనా మంచిదని, నా భోగట్టా అంతా చెప్పేశాను.

'ఓహో అలాగా, మీరేనా టీచరుగా వస్తున్నది,' అని చాలా సంతోషాన్ని వెలిబుచ్చాడాయన.

కొంతసేపు అలా ఆయనతో మాట్లాడాను. వెంకటేశ్వర్లుగారు ఎంతో ఆప్యాయంగా "మీరు హాయిగా నిద్రపోండి, పిఠాపురం రాగానే నేను మిమ్మల్ని లేపుతాను. తరువాత యిద్దరం కలిసి వెళదాం" అన్నారు నన్నుద్దేశించి. నేనేమీ సమాధానం చెప్పలేదు, రిజర్వుడుగారికి పని అప్పచెప్పటం యిష్టంలేక. వెంకటేశ్వర్లుగారు తిరిగి అందుకుని "ఫరవాలేదు మీరు పడుకోండి, నాకీ రైలు ప్రయాణం అలవాటే" అన్నారు. వారి సహాయానికి నేనెంతో సంతోషించి హాయిగా నిద్రపోయాను.

రైలుపెట్టెలో నిద్రపోతున్నానన్నమాటేగాని, ఆ మత్తులో, ఇంట్లో హంసతూలికా తల్పంమీద అంటే, నేనుకొత్తగా చేయించుకున్న హంసమార్కు కొంపుకాటుమీద నిద్రపోతున్నట్టే ఉన్నది. నిద్రంటే అది. పోయినా అలాటి అలారం ప్రూఫ్‌లాంటి నిద్రపోవాలిట.

అకస్మాత్తుగా తెల్లారకట్ట అంత గాఢనిద్రలోనూ వచ్చిందో పీడకల. కోరివి దయ్యాలన్నీ కలసి, నన్నొకనట్టడవిలో దిగవిడిచి, నన్నొదిలేసి వెళ్ళిపోయినట్టూ, ఆ పిశవదలడానికి మా నాయనమ్మ చీపురుతో నా ఒళ్ళంతా బాదుతున్నట్లూను. ఆ దెబ్బలు తటుకోలేక నాకు మెలకువ వచ్చింది. అప్పుడు రైలు కదలటల్లేదు. శుభ్రంగా ఆగిపోయి ఉంది మూడుసార్లు కళ్లుసరిగా తెరిచిచూచినా, ప్రక్కనే రిజర్వుడుగారు లేకపోగా, ఆయన తాలూకు గుర్తుకూడా అక్కడేమీ లేదు. ఆ దృశ్యం నాకంతు పట్టలేదు. అరనిముషం పరికించి చూస్తేగాని, వాతావరణం నాకర్థమవలేదు, అప్పటికే తెల్లవారి చాలాసేపయినట్లు.

తటాలున పైనుంచి క్రిందికి దూకేను. ఆ దూకడంలో పొజిషన్ కొంతతప్పి, నేను వెళ్ళి ఒక ముసలాయన కాలుమీదపడ్డాను. ఆ వృద్ధుడు ఒక పెద్ద వాక్యం లోలోపల అనుకుంటున్నట్లుగా పెదిమలు కదిల్చి, పైకిమాత్రం, "అప్పుడే ఏం కొంప మునిగిపోయిందని దూకేవు నాయనా?" అని కోపంగానే అన్నాడు బాధను వ్యక్తం చేస్తూ. 'లేదండీ చూడలేదు' అని క్షమాపణ వేడుకొని, పెట్టెలోంచి ప్లాట్‌ఫారం మీదికి దిగేను.

అది వాల్తేరు స్టేషన్. నా గుండె ఝల్లుమన్నది. నా జన్మలో ఒకే ఒకసారి మా మావయ్యగారింట్లో తగిలిన, ఎలక్ట్రిక్ షాక్ తిరిగి తగిలింది వంటికి. ఎంతో భయం వేసినందువల్ల కాళ్ళు కొద్దిగా వణుకుతున్నాయని చెప్పుకున్నాను. ఎదురుగా వున్న వాల్తేరు బోర్డు చూసేటప్పటికి, ఇంకెక్కడి పిఠాపురం అనుకున్నాను. "ఒరేయ్ జాగర్త, నిద్రపోయి విశాఖపట్నంలో దిగేవ్" అని, నే బయలుదేరబోయే ముందు మా నాన్న అన్న మాటలు జ్ఞాపకానికి వచ్చాయి.

ఎంత ఘోరం! ఇప్పుడు ఏమిటి చెయ్యటం అన్న ప్రశ్న పుట్టింది. రైలువంక చూశాను. 'ఏం ఇప్పటికయినా దిగుతావా, యింకా వస్తావా' అని నిర్దాక్షిణ్యంగా నావంక చూసింది రైలు. 'ఆలస్యం అమృతం విషం' అన్న సూక్తి సెమరువేసికొని పెట్టెలోని కొళ్ళి సామగ్రినంతా బయట పడేసి నేనూ బయటపడ్డాను

అసలింతకూ ఆ మహానుభావు డేడీ అని బండిలో తిరిగి అడుగు పెట్టాను. ఎవరిని ఏమడుగుదామన్నా అప్పటికి ఐదు నిమిషాల ముందే డగ్గుతిక ఏర్పడి గొంతు పూడుకుపోయింది. స్వరంలో కంపనం పుట్టుకొచ్చింది.

"ఏవండీ బెజవాడలో ఎక్కి ఇక్కడ పడుకున్నాడే ఆయ నేడండీ యెక్కడికి వెళ్ళాడు" అని బండిలో పదిమందినీ అడిగేను.

'అదేమిటయ్యా ఆయన మీ అన్నయ్యే గదా, ఎక్కడికెళ్లాడో నీకు తెలియదా' అని సాక్షీగా సమాధానం చెప్పారు.

'మా అన్నయ్యేవిటండీ నాపిండాకూడూ! ఆయనెవరో ఇంతకుముందు నేనెరుగనే ఎరుగను' అని గగోలు పెట్టాను.

అక్కడున్న పదిమంది పెద్దమనుషులూ ఆశ్చర్యంతో "ఆయన పిఠాపురం స్టేషనో దిగేడండి. దిగుతూ దిగుతూ—మిమ్మల్ని గురించి, యితను మా తమ్ముడూ, హకారా వెళుతున్నాడు, ఇతణ్ని లేపకండి అని చెప్పి వెళ్ళాడు" అని చెప్పారు.

ఎంత మోసం! ఎంత మోసం! ఈ అకారణ వైర మెందుకో ఈతనికి నామీద అనుకుని, "అయ్యో రామా! ఆయనెవరో వెంకటేశ్వర్లుటండీ, పిఠాపురం స్కూలుకి రిజర్వుడుగా వెళుతున్నాడంటేనూ నేను కూడా అక్కడికే వెళుతున్నానని చెప్పిన మీదట, మీరు పడుకోండి, నేను పిఠాపురంరాగానే లేపుతాను అని అన్నాడు. అంతే" అన్నాను ఏడుపుముఖం పెట్టి.

(56-వ పేజీ చూడండి)



మరియు హైదరాబాదు.

# ఉద్యోగం దొరికింది

(23-వ పేజీ తరువాయి)

నాకు జరిగిన ప్రమాదానికి నా రెంతో జాలిపడి "అయ్యో మరి యింకేం తెలుసు నాయనా; యిందాక టిక్కెట్టు కలెక్టరు డబ్బు కట్టమన్నప్పుడు ఆయన మీ జేబులో తన్నేతీసి డబ్బిచ్చేశాడే" అని వాపోన్నారు.

నా గుండె ఆగిపోయింది. చేతులు జేబు లోనికి పోనిచ్చి మనీపర్సులో చూద్దునుగదా దాదాపు వన్నెండు రూపాయలు తగ్గి ఉన్నాయి. 'నా ఖర్మలెం డిదంతా, మీరు మాత్రం ఏం చేస్తారు. ఆయన నన్నింత మోసం చేస్తాడని నేను మాత్రం అనుకున్నా నా,' అనే వాక్యాన్ని దుఃఖరసంలో ఒప్పించాను.

కళ్ళంబడి నీళ్ళు తక్కువేగాని, ఒకమూల ఏడుపొస్తోంది. అతగాణ్ణి నమిలి మింగేయాలన్నంత కోపమొచ్చింది. నా తెలివి తక్కువ తనానికి ఒకమూల నన్ను నేనే తిట్టుకుంటున్నాను.

ఇంతలో ఒక బొజ్జమీసాలాయన, నాకు ధైర్యం చెప్పాల్సిందిపోయి, నాలో ఏదో తప్పున్నట్లు, "ఇంత లోకజ్ఞానం లేకపోతే నీవు మేష్టరు పనేంచేస్తావయ్యా" అని ఎత్తి పొడిచాడు. నేనేం మాట్లాడలేదు.

ఆ తాతయ్య తిరిగి అందుకుని 'నీవు చెప్పిన వెంకటేశ్వర్లుగార్ని రిజర్వుడు లిస్ట్ లో వేసి ఉంటారు. ఒకవేళ మీరు ఉద్యోగానికి చేరమన్న టైముకి హాజరు కాకపోతే ఆయన్ని వేస్తారన్నమాట. రిజర్వుడు ఏదో ఉద్యోగమనుకున్నావేమో. నీవు టైముకి చేరకుండా చేసేందుకు ఆయన నిన్నిక్కడదాకా దొట్టాడు.' అని జరిగిన మోసాన్ని వ్యాఖ్యానం చేశాడు.

నే తెల్లబోయి, ముఖమంతా కాశ్మీర కూరుకులో నింపి, ఇదంతా నా ఖర్మలేండి అని రైలు దిగి ఫ్లాట్ ఫారం మీద ఉన్న బెంచీమీద కూలబడ్డాను. అప్పుడు లోకమంటే ఏమిటో అర్థమై, తరువాత కర్తవ్యం నిర్వహించే పథకం వేసుకున్నాను.

నానా అవస్థాపడి ఆవేళ సాయంత్రం మూడు గంటలకి గమ్యస్థానం చేరుకున్నాను. నేను స్కూల్లోకి వెళ్ళేటప్పటికి, నా కంటె ఎంత ముందొచ్చాడో మరి, ఆ బజుట వరండాలో నుంచుని ఉన్నాడా రాక్షసుడు.

పది గంటలకే వన్నారమ్మన్నారు గదా ఇప్పుడేమో మూడయిందాయెను. బహుశా నా ఉద్యోగం ఆయనకే యిచ్చేసి ఉంటారనుకున్నాను. అయినా యింతదాకా వచ్చి సందేహంతో వెనక్కు తిరగట మేమిటని, హెడ్మాస్టరు దగ్గిరకి నేరుగా వెళ్ళిపోయాను నమస్కారము మొదలుగాగల ప్రక్రియలు జరిగిన తరువాత నా ప్రయాణంలో జరిగిన ప్రణయాన్ని ఆయనకి వివరించాను.

'ఇంకా సమయం ఒక అర గంట ఆలస్యం గావస్తే మీ ఉద్యోగం పోయేద'ని ఆయన వినుకున్నారు. ఆ మాటలు విన్న నాకు గుండెల్లో ఉన్న బాధ సగం తగ్గింది.

నేను సంతకంపెట్టి బ్రతుకు జీవుడా అని గాలి పీల్చుకొనేందుకు బయటికి వద్దునుగదా అక్కడ ఎవ్వరూ లేరు.

ఆ తృప్తియంతో విమరకుం టూ 'పాకం కమించుగాక' అన్న శాఖకుకే మెల్లగా అనుకున్నాను! ★

# [illegible]

(26-వ పేజీ తరువాయి)

లకు శ్రద్ధ తక్కువై, నా కార్యనిర్ణయాలు చేర్పుకుంటారు. 19 తేదిని ఆ రాథం గము. 20, 21, 22 తేదీలలో మాట నేర్పరి తనము వల్ల కార్యలాభము. 23 న ఇంట్లోవారికి అస్వస్థత. 24, 25 తేదీలలో శుభ్య కాక్య శ్రవణము, ఈశ్వర చింత.

## * శతభిషం [గో, సా, సీ, సూ] *

ఈ వారము కార్యభారము యెక్కువ. డబ్బును గురించి ఎక్కువ కష్టము కలుగుతుంది. అవసరాలకు చాలక సర్దుబాటు చేసుకోలేక కిందామీద పడతారు. ఇతరుల పనులు నెరవేర్చిందికి పూనుకొని వివాదాలకు లోనౌతారు. భార్య ఆరోగ్యము సరిలేనందున వ్యథపొందుతారు. ఉద్యోగస్తులకూ ఒత్తిడి ఎక్కువగా వున్నమా తోటివారి సహాకారము లభిస్తుంది. వర్తకులకు ప్రయాణములవల్ల శ్రమ కలిగినదూ లాభముంటుంది. 19 న తేదిని త్రిప్పట, ఆర్థికముగా ఒత్తిడి, 20, 21, 22 తేదీలలో ప్రయాణము, కొంత లాభము. 23 న ఆరోగ్య చింతచే మనో వ్యథ. 24, 25 తేదీలలో శ్రమతో కూడిన కార్యక్రమము. స్వల్పలాభము.

## * పూర్వాభాద్ర [సే, సో, దా, దీ] *

ఈ వారము చాలా పనులు నెరవేర్చిందికి మీ సామర్థ్యము సంతటినీ ఉపయోగించి నమా ప్రతి ప్రయత్నానికి ఆటంకము కలుగుతుంది. వృథాగా ఖర్చులు అవుతవి. అయినమా చలించకుండా ప్రయత్నించి కార్య సాధన పొందుతారు. డబ్బుకు ఇబ్బంది కలిగినప్పటికీ సోదర సహాయమువల్ల చాలా మట్టుకు సర్దుబాటు అవుతుంది. ప్రమాదములు జరిగే సూచనలున్నవి జాగ్రత్తవల్ల తప్ప వచ్చును. యంత్రములు నడిపే నిపుణులకూ, ఇనపసామానుల వ్యాపారస్తులకూ, భూస్వాములకూ మేలుకాలము. 19 న తేదిని త్రిప్పట, ఆటంకములు, 20, 21, 22 తేదీలలో ఆదాయాభివృద్ధి, బంధు సహాయము. 23 న ప్రమాద సూచన. 24, 25 లలో కార్య లాభము.

## * ఉత్తరాభాద్ర [దూ, శం, ఝా, థా] *

ఈ వారము మీకు యోగప్రదము. అధికారములో వున్న వారి సహాయమువల్లనూ మీ బుద్ధిబలమువల్లను ప్రయత్నించి కార్య సాధన పొందుతారు. కొత్తవారితో పరిచయము కలుగుటు, శుభవార్త వినుట మొదలగు మంచి ఫలితాలు కలుగుతాయి. ఇంట్లోవారి ఆరోగ్యము బాగుపడుతుంది. గణిత శాస్త్రజ్ఞులకు, కవులకు, కళాకారులకు యోగకాలము. వాక్ర్లకు మందుల వర్తకులకు లాభము. 19 న తేదీ కార్యావసరముచే తీరిక లేని త్రిప్పట. 20, 21, 22 తేదీలలో ప్రయాణము, అధికారుల సహాయము, కార్యలాభము. 23 న అలసట. 24, 25 లలో మిత్రదర్శనము, లాభము. ఖర్చులు ఎక్కువ.

## * రేవతి [దే, దో, చా, చీ] *

ఈ వారము మీ ఆశయాల ప్రకారము కార్యనిర్ణయము జరిపి ఫలమును పొందుతారు. ఆర్థిక, మానసిక, ఆరోగ్య విషయాలలో ఉత్సాహముగా వుంటారు. లాభకరమైన ప్రయాణములవల్ల వర్తకులకు యోగకరముగా వుంటుంది. ఉద్యోగస్తులకు మంచి కాలము. జోడా పెరగవచ్చును. పిల్లల యొక్క అభివృద్ధిచే సంతోషము పొందుతారు. మత గ్రంథములు చదివి జ్ఞానాభివృద్ధి చేసుకుంటారు. ఉపాధ్యాయులకూ, పండితులకూ, న్యాయవాదులకూ, నటీనటులకూ, మేలుకాలము. 19 న కార్యలోందరలచే శ్రమ. 20, 21, 22 తేదీలలో ప్రయాణము, ధనలాభము, పండితగోష్ఠి, 23 అలసట. 24, 25 తేదీలలో బంధు దర్శనము, శుభకార్య చింత. ★





## నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్త, విస్తృత్తువ వగైరా హరించు బలము రక్తవృద్ధి కల్గించును. 20 చి. డబ్బి రు. 3-4-0. పోస్టేజిరు. 1-1-0

వి. వి. వి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెండేపి (PO) నెల్లూరుజిల్లా.

RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము అనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

సులకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు - 2.


Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad